క్లుప్తంగా...

కెమిస్ట్, డ్రగ్గిస్ట్ నూతన కమిటీ ఎన్నిక


రచ్చ కిషన్

బోడుప్పల్: బోడుప్పల్ కెమిస్ట్, డ్రగ్గిస్ట్ (ఫార్మసీ) నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రచ్చ కిషన్, ప్రధాన కార్యదర్శిగా మల్లారెడ్డి, కోశాధికారిగా ఉపేందర్, గౌరవ అధ్యక్షులుగా సిద్ది రాజేందర్, సభ్యులుగా భాస్కర్, రవికుమార్, శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్, ఉపేందర్, శ్రీధర్, శ్రీనివాస్, రాజేష్, వరుణ్, వెంకట్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్‌శర్మ, ప్రధాన కార్యదర్శి తిరుమలరెడ్డి, కోశాధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా సునీల్‌యాదవ్


సునీల్‌యాదవ్

మల్కాజిగిరి: బీజేపీ మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా అధికార ప్రతినిధిగా మల్కాజిగిరికి చెందిన సీనియర్ నాయకులు సునీల్‌యాదవ్ నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షుడు పి.హరీష్‌రెడ్డి సునీల్‌యాదవ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పదవి రావడానికి సహకరించిన కార్పొరేటర్ శ్రవణ్, జిల్లా అధ్యక్షుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

36 మంది రౌడీ షీటర్ల బైండోవర్



అల్వాల్: నేరేడ్‌మెట్, మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ల పరిధిలో 36 మంది రౌడీ షీటర్లను శనివారం బైండోవర్ చేశారు. మల్కాజిగిరి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఎదుట రౌడీ షీటర్లను పోలీసులు హాజరుపరిచారు. ఎన్నికల సమయంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు ఉంటాయని తహసీల్దార్ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నిలు జరిగేలా అందరూ సహకరించాలన్నారు.

నాచారంలో ఫ్లాగ్‌మార్చ్



మల్లాపూర్: ఎన్నికల నేపథ్యంతో నాచారం పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. నాచారం ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్, బాబానగర్, రాఘవేంద్రనగర్ నుంచి స్వార్ వరకు ఫ్లాగ్‌మార్చ్ కొనసాగింది. కార్యక్రమంలో నాచారం పోలీసులు, సీఐఎస్‌ఎఫ్ సాయుధ బలగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఈడబ్ల్యూఎస్ కాలనీలో మూడు రోజుల క్రితం కీసరగుట్ట మాజీ డైరెక్టర్ నరేశ్‌గౌడ్ సోదరుడి కూతురు భావన అనారోగ్యంతో మృతిచెందింది. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మృతురాలి నివాసానికి శనివారం వెళ్లి కుటుంబీకులను పరామర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్ నర్సింగ్‌రావు, బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ నర్సింగ్‌రావు, సురేశ్‌గౌడ్ పాల్గొన్నారు.


కీసరగుట్ట దేవాలయం మూసివేత

కీసర: చంద్రగ్రహణం కారణంగా కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం మధ్యాహ్నం 1గంట నుంచి ఆదివారం ఉదయం వరకు మూసి వేస్తామని కీసరగుట్ట వేదపండితులు, ఆలయ చైర్మన్ తటాకం రమేష్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఉదయం స్వామివారికి నిత్యపూజలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం 1 గంట సమయంలో దేవాలయాన్ని మూసేశారు. తిరిగి ఆదివారం ఉదయం దేవాలయాన్ని సంప్రోక్షణ చేసిన అనంతరం ఉదయం 8గంటల తర్వాత భక్తులను అనుమతిస్తామన్నారు.

ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు..

అడ్డగోలుగా ప్రచారాలు.. జోరుగా వ్యక్తిగత ఆరోపణలు

- ఉన్నది లేనట్లు.. లేనిది ఉన్నట్లుగా చూపుతూ ప్రచారం
- కోడ్‌ను పట్టించుకోని సోషల్ మీడియా సైనికులు




ఒకే పోస్టులో రెండు భిన్న ప్రచారాలు

మేడ్చల్: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో రాజకీయ ప్రచారాలు అడ్డగోలుగా చేయవద్దని అధికారులు హెచ్చరిస్తున్నా వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. తాము సమర్థించే పార్టీలు, అభ్యర్థుల కోసం ఇష్టానుసారంగా ప్రచారాలు చేస్తూ సోషల్ మీడియాను ఫాలో చేసే వారికి చిర్రెత్తిస్తున్నారు. ఎవరికి ఇబ్బందులు లేకుండా తమ ప్రచారం తాము చేసుకోవాలని నిబంధనలు ఉన్నా అడ్డూ అదుపు లేని సోషల్ మీడియాలో పోస్టింగ్‌ల జోరుగా కనిపిస్తోంది.

ప్రత్యేక గ్రూపులు..

ఎన్నికల ప్రచారంతో పాటు ఎన్నికల్లో మీడియా ప్రభావం ఎక్కువగా ఉండటంతో సోషల్ మీడియాను నేటి రాజకీయ నాయకులు ఎక్కువగా వాడుకుంటున్నారు. ప్రధానంగా వాట్సాప్, ఫేస్‌బుక్‌లను ఎక్కువగా వాడుతున్నారు. యూట్యూబ్‌కు కొంతవరకు నియంత్రణ ఉంది. అన్ని రాజకీయ పార్టీల నాయకులు తమ పరిధిలో ఉండే ఓటర్ల నంబర్లు సేకరించి గ్రూపులుగా తయారు చేస్తున్నారు. మా ఊరు, మన వార్డు, మన కాంగ్రెస్, మన బీజేపీ, మన బీఆర్‌ఎస్, జంగయ్య సైన్యం, మల్లారెడ్డి సైన్యం, మున్సిపాలిటీ, మండలం, నియోజకవర్గం ఇలా వార్డు స్థాయి నుంచి నియోజకవర్గస్థాయి వరకు గ్రూపులు ఏర్పాటు చేసి వాటి ద్వారా జోరుగా ప్రచారం చేస్తున్నారు. వారు పెట్టే పోస్టింగ్‌లు నిజమో కాదో ఎవరికీ తెలియదు.. కానీ చక్కర్లు మాత్రం జోరుగా కొట్టిస్తున్నారు. ఓ ప్రముఖ సర్వేలో మా అభ్యర్థికి 70శాతం మంది ఓటర్లు మొగ్గుచూపారని, గెలుపుమాదే అని ప్రచారాలు జోరుగా చేసుకుంటున్నారు. ఆ సర్వే ఎవరూ చేశారు, ఏ సంస్థ చేసింది పోస్ట్ పెట్టిన వాడికే తెలియదు. అభిమానం కట్టలు తెంచుకుని ఉండటంతో వాట్సాప్‌లో ఫార్వర్డ్ చేయడం ఫేస్‌బుక్‌లో షేర్ చేయడమే వారి పని.



సోషల్ మీడియాలో నాయకుల ప్రచారం పోస్టింగ్‌లు

ప్రత్యేకంగా పని..

సోషల్ మీడియా ప్రభావం సమాజంపై ఎక్కువగా ఉండటంతో ప్రచారంలో నాయకులు దానిపై ఆధారపడుతున్నారు. వీటీ కోసం స్థానికంగా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఫొటోలు పెట్టి అందంగా మేకప్ చేసి సందేశాలను విడుదల చేస్తున్నారు. ఒక్కో మెసేజ్‌కు రూ.30, వీడియోకు రూ.50 వరకు వసూలు చేస్తున్నారు. చాలామందికి ఇదో రకం ఉపాధిగా మారింది. ఫొటోలు పెట్టుకొని గ్రూపుల్లో ప్రచారాలు చేయడం, వాట్సాప్‌లలో పెట్టడం, స్టేటస్ పెట్టుకోవాలని సూచించడం వంటి మెసేజ్‌లు ఎన్నో కనిపిస్తున్నాయి. ఎన్నికలకు నెల రోజుల సమయం ఉన్నా సోషల్ మీడియాలో ప్రచారం మాత్రం జోరుగా సాగుతోంది. ఇప్పుడే ఇలా ఉంటే ఎన్నికలు దగ్గర పడితే పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు అంటున్నారు.

అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటా..


మాట్లాడుతున్న మర్రి రాజశేఖర్‌రెడ్డి

మర్రి రాజశేఖర్‌రెడ్డికి డ్రైవర్ వెల్ఫేర్ అసోషియేషన్ మద్దతు

అల్వాల్: బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ఉన్న విశ్వాసంతో మల్కాజిగిరి నియోజకవర్గంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు తనకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని, బీఆర్‌ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం వెంకటాపురం డివిజన్ పరిధిలోని స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్‌తో కలిసి పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూదేవినగర్ వెంకటాపురంలో ఉన్న డ్రైవర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు మర్రి రాజశేఖర్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటా అని ఆయన హామీ ఇచ్చారు.

అండగా ఉంటా ఆశీర్వదించండి

మల్కాజిగిరి: మల్కాజిగిరి ప్రజలకు అండగా ఉంటానని రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బీజేఆర్‌నగర్, సత్తిరెడ్డినగర్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న ఎమ్మెల్యే వ్యక్తిగత స్వార్థం తప్ప సమస్యలను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. కార్పొరేటర్ మురుగేష్, మాజీ కార్పొరేటర్లు ఆకుల నర్సింగరావు, జగదీష్‌గౌడ్, నాయకులు నవీన్‌యాదవ్, నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు ఎన్నో సేవలందించా

ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి


మాట్లాడుతున్న బండారి లక్ష్మారెడ్డి

కాప్రా: ఉప్పల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మద్దతు తెలుపుతూ భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్‌టీయూ) ఆధ్వర్యంలో వచ్చేనెల 5వ తేదీన నిర్వహించే ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేయాలని బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ అన్నారు. శనివారం కాప్రాలోని బీఎల్‌ఆర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కార్మికులకు తన ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానన్నారు. తాను గెలిచిన వెంటనే ఉప్పల్ నియోజకవర్గంలో కార్మిక భవన్ నిర్మించి ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, యూనియన్ నాయకులు పాండు నాయక్, రమేష్, సీహెచ్.సాయికుమార్, హమాలీ శ్రీనివాస్, కురుమయ్య, రూప్ చంద్, కోరప్ప, అంజన్న, రవి, నిర్మలారెడ్డి, మధుకుమార్, రాజు, అశోక్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


ప్రచారంలో భాగంగా కరపత్రాలు పంపిణీ చేస్తున్న బుచ్చిరెడ్డి, సంజీవ్‌రెడ్డి

బోడుప్పల్: కార్యకర్తలు, నాయకులు బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, బోడుప్పల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి అన్నారు. 4, 17 డివిజన్‌ల్లో శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడ్చల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి రెండోసారి గెలుపు కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. కార్యకర్తలు, నాయకులు సైనికుల వలే పని చేసి భారీ మెజార్టీతో గెలిచేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, 4వ డివిజన్ ఇన్‌చార్జి జరిగె రమేష్‌యాదవ్, 17వ డివిజన్ ఇన్‌చార్జి ఏనుగు ప్రతాప్‌రెడ్డి, నేతలు గణేష్, కూరాకుల ఉప్పలయ్య, తాల్క శత్రుఘ్న, ఉప్పరి విజయ్, మైసగల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఉత్పాదకత పెంచే ప్రాజెక్ట్‌కు శ్రీకారం

సాక్షి, సిటీబ్యూరో: యునైటెడ్ నేషన్స్ ఎకనామిక్ అండ్ సోషల్ కమిషన్ ఫర్ ఆసియా అండ్ పసిఫిక్(ఎస్కాప్) ప్రతిష్టాత్మక ఇన్‌క్లూజివ్ బిజినెస్ ప్రోగ్రామ్‌లో పాల్గొనటానికి తెలంగాణకు చెందిన డెయిరీ బ్రాండ్ సిద్స్ ఫార్మ్ ఎంపికైంది. ఈ విషయాన్ని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న రైతుల కోసం ×డెయిరీ రైతుల పాల ఉత్పాదకతను వార్షికంగా 1.2 రెట్లు మెరుగుపర్చడం అనే లక్ష్యంతో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌ను ప్రారంభించనున్నామని ఇన్‌క్లూజివ్ బిజినెస్ ప్రోగ్రామ్ కింద ఎకోసియేట్, ఎండెవాలతో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు.

ఎన్నికలు సాఫీగా సాగేలా..



సాక్షి, మేడ్చల్ జిల్లా: ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి పనిని జాగ్రత్తగా, పకడ్బందీగా నిర్వహించాలని ఎలాంటి జాప్యం లేకుండా నివేదికలు సమర్పించడం, చర్యలు తీసుకోవడం సక్రమంగా చేపట్టాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని శిక్షణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ - ఎంసీసీ), జిల్లా గ్రీవెన్స్ కమిటీ, పోస్టల్ బ్యాలెట్, లా అండ్ ఆర్డర్, మీడియా మానిటరింగ్ (ఎంసీఎంసీ), స్వీప్ అంశాలపై సంబంధిత అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. జిల్లాలో పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు అవసరమైన మేరకు నియోజకవర్గంలో అన్ని బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ఎన్నికల కేంద్రాల్లో ఏమైనా పనులు చేపట్టాల్సిన ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా నోడల్ అధికారులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వద్దు


మాట్లాడుతున్న ఎన్నికల అధికారి అభిషేక్ అగస్త్యా

ఉప్పల్: ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల అధికారి అభిషేక్ అగస్త్యా శనివారం వివిధ విభాగాల అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అధికారులకు ఎన్నికల విధులపై దిశానిర్దేశం చేశారు. విధుల్లో అలసత్వం వహించవద్దని సూచించారు. ఎక్కడా చిన్న పొరపాట్లు చేయవద్దని జవాబుదారిగా వ్యవహరించాలని సూచించారు. సీ- విజిల్ యాప్‌పై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌టీ, వీఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, ఈఆర్‌వో, ఏఈఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సును జయప్రదం చేయండి

మల్కాజిగిరి: చింతల్ భగత్‌సింగ్ నగర్‌లో ఆదివారం జరిగే ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సును జయప్రదం చేయాలని వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు వినయ్ పిలుపునిచ్చారు. వినయ్ మాట్లాడుతూ వచ్చేనెల 18న హైదరాబాద్‌లో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభలో భాగంగా జిల్లా సదస్సు జరుగుతుందని, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రణయ్‌కుమార్, అనిల్, గిరిబాబు, శేఖర్, నవీన్ పాల్గొన్నారు.



అనుమానాస్పద స్థితిలో మహిళా మృతి


లక్ష్మి (ఫైల్)

అల్వాల్: అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన ఘటన అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మచ్చబొల్లారం గోపాల్‌నగర్‌కు చెందిన లక్ష్మి(32) దినసరి కూలి. మూడు రోజుల క్రితం కూలీ పనికి వెళ్లి తిరిగి రాలేదు. మూడు రోజుల క్రితం అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో అదృశ్యమైనట్లు కేసు నమోదైంది. శనివారం తుర్కపల్లి రైల్వే ట్రాక్ సమీపంలో పడి ఉంది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా మృతిరాలి ఒంటిపై గాయాలు ఉన్నట్లు గుర్తించారు. గుర్తుతెలియని వ్యక్తులు లైంగికదాడి చేసి హత్య చేసి ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

దివ్యాంగులంతా ఓటు వేసేలా అవగాహన


దివ్యాంగులకు ఓటుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఉప్పల్: దివ్యాంగులు నూటికి నూరు శాతం ఓటింగ్‌లో పాల్గొనేలా చూడాలని ఎన్నికల అధికారులు ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేశారు. ప్రాజెక్ట్ అధికారి రమాదేవి ఆధ్వర్యంలో దివ్యాంగులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో 3,524 మంది దివ్యాంగులు ఓటు హక్కును కలిగి ఉన్నారని వారిని పోలింగ్ స్టేషన్ వరకు తీసుకువచ్చి ఓటు వేయించాలని సూచించారు. పోలింగ్ స్టేషన్‌కు రాలేని వారిని గుర్తించి పోస్టల్ బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేయించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ దివ్యాంగుల సమాఖ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..


వెంకటాపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

అల్వాల్: కాంగ్రెస్ గెలుపునకు అందరూ సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. వెంకటాపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఆయన కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్‌తో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. మల్కాజిగిరిలో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విన్నవించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు బీఎస్ రమేష్, కృష్ణగౌడ్, లక్ష్మీకాంత్‌రెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపు కోసం అంతా కృషి చేద్దాం

పీర్జాదిగూడ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు దర్గ దయాకర్‌రెడ్డి


ప్రచారంలో భాగంగా సిక్టర్లను అంటిస్తున్న దయాకర్‌రెడ్డి

బోడుప్పల్: మేడ్చల్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి గెలుపును కోరుతూ 18వ డివిజన్ కార్పొరేటర్ పులకండ్ల హేమలతా జంగారెడ్డి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి పీర్జాదిగూడ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు దర్గ దయాకర్‌రెడ్డి హాజరై గోడకు సిక్టర్లను అంటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా ఉండి పార్టీ గెలుపు కోసం కృషి చేద్దామన్నారు. గడిచిన 9 ఏళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి సంక్షేమం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పులకండ్ల జంగారెడ్డి, 18వ డివిజన్ ప్రధాన కార్యదర్శి ప్రమోద్‌కుమార్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి



అల్వాల్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి

అల్వాల్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలే మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపునకు దోహదపడతాయని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని టెంపుల్ అల్వాల్, కిషన్‌ప్రసాద్ కాలనీ, జీహెచ్‌ఎంసీ పరిసర ప్రాంతాల్లో కార్యకర్తలు, నాయకులతో ఆమె ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను గడప గడపకూ తీసుకెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు వీఎస్ రాజు, శ్రీనివాస్, సూర్యప్రకాష్‌రెడ్డి, సంజీవ రాజు, హరి, కృష్ణవేణి, వాణి, మాధవి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ఆరోపణలు అవాస్తవం

మల్కాజిగిరి: మల్కాజిగిరి ఎమ్మెల్యే ఆరోపణలు అవాస్తవమని మల్కాజిగిరి సర్కిల్‌కు చెందిన కార్పొరేటర్లు సునీతాయాదవ్, మీనారెడ్డి, మాజీ కార్పొరేటర్లు జగదీష్‌గౌడ్, ఆకుల నర్సింగరావు, బీఆర్‌ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి జితేందర్‌రెడ్డి, జేఏసీ వెంకన్న తెలిపారు. ఆర్‌కేనగర్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మెల్యే మల్కాజిగిరిలో పోటీ చేసేందుకు వచ్చినప్పుడు పూర్తి మద్దతు ఇచ్చామన్నారు. పార్టీ ఎమ్మెల్యేకు పూర్తిగా సహకరించిందని, కేటీఆర్ సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ఎమ్మెల్యే తనకు వచ్చిన మెజార్టీ తన వల్ల కాదని పార్టీ వల్లనే అని గుర్తుంచుకోవాలన్నారు. సమావేశంలో కార్పొరేటర్ మురుగేష్, రాముయాదవ్, నర్సింగరావు, కాటం రాజు, నేమాని శ్రీధర్, ఢిల్లీ పరమేష్ పాల్గొన్నారు.




హెచ్‌బీకాలనీలో ప్రచారంలో పాల్గొన్న ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి


వినాయక్‌నగర్‌లో కురుమ సంఘం సమావేశంలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు


ఉప్పల్ కాంగ్రెస్‌పార్టీ అధ్వర్యంలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి, నాయకులు